
నవభూమి
వరంగల్
అనుబంధం
02 నవంబర్,2024 శనివారం పేజీలు:4
www.epaper.navabhoomi.in



డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోని పేదలకు

# పట్టాలు ఇవ్వాలి

- కళ్లెం డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న
- పేదలకు పట్టాలు ఇవ్వాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతి పత్రం అందజేసిన
- సిపిఎం నేతలు కాలనీ వాసులు



**జనగామ నవభూమిప్రతినిధి నవంబర్(1)** జిల్లాలోని లింగాల గణపురం మండలం కళ్లెంగ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలివ్వడంతో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హన్మకొండలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ఇండ్లుఇస్తామని చెప్పి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వలేదన్నారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కళ్లెం గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి 30 మంది పేదలను డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉండేలా ఉద్యమం నిర్వ హించామన్నారు. పలుమార్లు జిల్లా ఉన్నతా ధికారులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాలను ఆంధ్ఖుఅజేయడ%శీ% జరిగి నదని తెలిపారు. చిమ్మచీకటిలో అంధకారం లో ఉంటున్న పేదలకు తక్షణమే సౌకర్యం కల్పించాలని మంచినీరు రోడ్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతిపత్రాలు అందజేసిన కూడా సమస్యను పరిష్కరించ లేదన్నారు ఈవిషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లేందుకు శుక్రవారం హన్మకొండలోని తన నివాసంలో కలిసి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరామని తెలిపారు. సంబంధితఅధికారులతోమాట్లాడి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న పేదల సమస్యలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీఇచ్చినట్లుతెలిపారు ఈకార్యక్రమంలో ఎండి అతియా సుల్తానా, కానుగంటి విజయ తిప్పారపు లావణ్య దుక్కిపాటి మేరీ మేడ శోభ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ గ్రామంలో గురువారం రోజున ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాటారం మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,భూపేల్లి రాజు,కిసాన్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు,చీకట్ల శివ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం

# కొనుగోలు చేయాలి

- రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల. యశస్వినీ రెడ్డి



**పాలకుర్తి నవభూమి నవంబర్ (1)** జిల్లాలోని కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలైన రైతు సేవాసహకార సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించినకార్యక్రమానికిపాలకుర్తి నియోజక వర్గశాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలి పారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు, రైతులను బాగుకోస%శీ% నిరంతరంకృషి చేసేది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని కొనియాడారు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందనితెలిపారు. భారతదేశానికిఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండులక్షల రుణమాఫీచేసిన ఘనతకాంగ్రెస్ ప్రజాప్రభుత్వానిదేనన్నారు. దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుం దని,ప్రతి దాన్యం గింజను ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతా వరణంలో జరుగుతున్న మార్పులనుదృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొను గోలుపూర్తి చేయాలని సూచించారు, కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షిం చేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బ్లాక్, మండలపార్టీఅధ్యక్షులు సురేష్నాయక్, సీనియర్నాయకులు వెంగళ్రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ మధు,క్రాంతి,కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సమగ్ర వివరాలను అధికారులకు అందజేయాలి



## బీసీ రిజర్వేషన్ దామాషా అంశంపై బహి రంగ విచారణకు విజ్ఞప్తులు

**బీసీ.వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్**



**నవభూమి జనగామ ప్రతినిధి నవంబర్(1)** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవస రమైన రిజర్వేషన్ల దామాషా అంశంపై బహి రంగ విచారణ కోసం విజ్ఞప్తుల దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖఅధికారి బి రవీందర్ తెలిపారు.తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ సభ్యులు రాష్ట్రంలోని.స్థానిక సంస్థల వారీగా వెనుకబాటు తనం ప్రభావాన్ని సమ కాలీన క్షుణ్ణమైన అనుభవ పూర్వక విచా రణ నిర్వహించటానికి హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో నవంబర్2శనివారంరోజున ఉదయం10:00గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలియజేసారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్,జిల్లా(హనుమకొండ,వరంగల్,ములుగు,జయశంకర్ భూపాలపల్లి,మహబూ బాబాద్,జనగామ)లోని అన్ని కులాలకు సం బంధించి ఆసక్తి కలిగిన ప్రతినిధులు వారి కులాలలో ఉన్నటువంటి సమస్యలు రాజ కీయ పరమైన,సామాజికపరమైన, ఆర్థిక పరమైన అభ్యర్ధనలు,సలహాలతో పాటుఆక్షే పణలను కమిషన్ చైర్మన్ సభ కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున 6 సెట్ల కాపీలతో పాటు అఫిడవిట్(20రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) సమ ర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో హాజరు కావ లసినదిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాలమేరకు జనగామ జిల్లావెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి బి.రవీందర్ తెలిపారు.

## భారీ వర్షంతో వరి,పత్తి పంటలకు తీరని నష్టం

**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని పలు గ్రామాలలో గురువారం రాత్రి భారీ వర్షం కురవడంతో కోతకు వచ్చిన వరి పంట ఈదురు గాలులతో నేల మట్టం అయిందని,తీవ్ర నష్టం వాటిల్లిందని,పొలాల్లో ధాన్యం నేల పాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటకు కూడా నష్టం వాటిల్లిందని పూత రాలి పోయిందని రైతులు తెలిపారు.పలు చోట్ల కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి పోయిందని రైతన్నలు తెలిపారు.నష్ట పోయిన రైతులను సర్వే చేయించి రైతులకు నష్ట పరిహారం అందేలా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు.





### కేంద్ర పథక అభివృద్ధి పనుల సమగ్ర వివరాలను

# బృంద అధికారులకు అందజేయాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్ (1)** కేంద్ర పథకాలతో చేపట్టిన అభివృద్ధి పనుల సమగ్రవివరాలను పర్యవేక్షణ బృంద అధికా రులకు అందించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల పనితీరును పర్యవేక్షణ బృందం సందర్శించి పరిశీలిస్తున్నందునసంబంధిత అధికారులుసమగ్రవివరాలను అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శు క్రవారంకలెక్టరేట్,కార్యాలయం లో, కేంద్ర ప్రభుత్వపథకాల అభివృద్ధి పరిశీ లించేందుకు కేరళ రాష్ట్రంతిరువనంతపురం లోని డైరెక్టర్,సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెం ట్,అండ్ డెవలప్మెంట్,నుండివచ్చినజాతీయ స్థాయి మోనిటరింగ్( ఎన్ ఎల్ ఎం )బృంద సభ్యులు జుబేద్ కివీస్, జన్సి లారెన్స్ జిల్లా లోని సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం 2024, నవంబర్ 1వ తేదీ నుండి 8 వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి సుమారు 12 కేంద్ర అభివృద్ధి పథకాల పనితీరును పరిశీలించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లాలో చేపడుతున్న గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్మెంట్ (సి ఆర్.ఏం) తిరువనంతపురం, కేరళ డైరె క్టర్‌ను ఆదేశించి ఉన్నారని, అందుకుగాను కేంద్రబృందం జిల్లాలో పర్యటించనున్నదన్నా రు.జిల్లాలో4మండలాలైన జనగామ, దేవరు ప్పుల, స్టేషన్ ఘన్పూర్, కొడకండ్ల మండలా లలో ఒక్కొక్క మండలంలో ఐదుగ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని20 గ్రామపంచా యతీలలో10గ్రామపంచాయతీలను తప్పక సందర్శించనున్నట్లుతెలిపారు.కేంద్రప్రభుత్వ పథకాలైన మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీపథకం,దీనదయాళ్ అంత్యో దయయోజన,ఆసరా పెన్షన్లు, ప్రధానమంత్రి కృషి పంచాయియోజన పథకంకింద వాటర్ షెడ్లు,చెక్ డ్యామ్లు, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంకిందపంచాయతీరాజ్ శాఖ రహదారులు, డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మోడరైజేషన్ క్రింద చేపట్టిన అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణలో చేపడుతున్నందున సహకరించాలన్నారు.ఈ సమావేశంలో జడ్పి డిప్యూటీ సి.ఈ.ఓ. సరిత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణ అభివృద్ధి అధి కారులుశ్రీనివాస్,చంద్రశేఖర్,పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ శ్రీనివాసరావు జిల్లా పంచాయతీ అధికారి స్వరూప,తదితరులు పాల్గొన్నారు.



### నవంబర్ 4న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు

# జీ తెలుగులో!

**వరంగల్, 01 నవంబర్ (నవభూమి):** ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్ అందిస్తున్నజీ తెలుగు మరో సరికొత్త సీరియల్ను తన అభిమానవీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధం,అనురాగాల నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ,కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ‘ఉమ్మడికుటుంబం’. ఈ సీరియల్లో ఉమ్మడి కుటుంబం విశిష్టత, ప్రాధాన్యం, కుటుంబ సభ్యుల మధ్యనున్న అనుబంధం,ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు.ఆకట్టుకునే కథతో రానున్న ‘ఉమ్మడి కుటుంబం’ నవంబర్ 4న ప్రారంభం,సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజుమధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో! ఉమ్మడి కుటుంబం అనే విలక్షణమైన కుటుంబ నేపథ్యంలో సాగేసరికొత్త సీరియల్తో వచ్చేస్తోంది జీ తెలుగు. కుటుంబమే మొదటి ప్రాధాన్యతగాజీవిస్తున్న ఆనంద భైరవి(రూప) తన కొడుకు కోసం తగిన వధువుని వెతుకుతుంది. సౌమ్యత, గౌరవం కలబోసినట్లున్నశరణ్య(సాక్షి)ను తన కొడుక్కి తగిన భాగస్వామిగా నమ్ముతుంది ఆనంద. శరణ్య సోదరి అనన్య(సుస్మిత) అందుకు పూర్తి భిన్నంగా ఆలోచిస్తూ స్వేచ్ఛయుత జీవనాన్ని ఇష్టపడుతుంది. ఆనందకుటుంబంలోకి అనన్య ఎలా ప్రవేశిస్తుంది? శరణ్య జీవితంలో ప్రతినాయకి ఎవరు? అనే విషయాలు తెలుసుకోవాలంటే ఉమ్మడికుటుంబం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే! రూప (ఆనంద), యశ్వంత్ (దర్శన్), సాక్షి (శరణ్య) ప్రధాన పాత్రల్లో నటిస్తున్నఈ సీరియల్లో కరమ్ (రోహిత్), సుస్మిత (అనన్య) కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అన్నదమ్ములు, తోడికోడళ్ల అనుబంధం, అసూయ, ప్రతీకారం ముఖ్యాంశాలుగా ఆసక్తికరంగా సాగే ఉమ్మడి కుటుంబం సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజుమధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవుతుంది.. మీ జీ తెలుగులో మాత్రమే!జీ తెలుగు అందిస్తున్న కొత్త సీరియల్ ‘ఉమ్మడి కుటుంబం’ ప్రారంభంతో ప్రస్తుతం ఉన్న ఇతర సీరియళ్ల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులుఉంటాయి. మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారమవుతున్న సీతా రామ ఇక నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రసారమవుతుంది. చాలాకాలంగాజీ తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న సూర్యకాంతం సీరియల్ ముగియనుంది.ప్రేక్షకులు ప్రసార సమయాల్లో మార్పుని గమనించి కొత్త సీరియల్ ఉమ్మడి కుటుంబంతోపాటుమీ అభిమాన సీరియల్స్ మిస్కాకుండా చూసేయండి!



# అనారోగ్యంతో మృతిచెందిన మల్లయ్య మృతికి మాజీ ఉపసర్పంచ్ నివాళులు

## తీగారం గ్రామ మాజి ఉప సర్పంచ్ మొగుళ్ళ.కుమార్ గౌడ్



**నవభూమి పాలకుర్తి నవంబర్(1)** జిల్లాలోని పాలకుర్తి మండలం తీగారం గ్రామంలో నివసిస్తూ పక్షవాతంతో ఇబ్బంది పడుతూ అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల.మల్లయ్య పార్థివ దేహానికి మాజీ ఉప సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ అభిమాన నాయ కులు మొగుళ్ళ.కుమార్.గౌడ్ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు.

# కాటారంలో విజయవంతమైన కబడ్డీ టోర్నమెంట్

**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అక్టోబర్ నెల 29,30,31 తేదీలలో నిర్వహించిన కాటారం డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలు గురువారంతో విజయవంతంగా ముగిశాయి.ఈ కబడ్డీ టోర్నమెంట్ లో ఐదు మండలాల నుండి వివిధ జట్లు పాల్గొనగా జట్ల మధ్య హెూరా హెూరీగా పోటీ నెలకొని నువ్వా నేనా అనే రీతిలో ఆటలు కొనసాగాయి.మూడు రోజులు నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ లో మహాదేవపూర్ మండలం లోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన జట్టు మొదటి బహుమతి 10,000/- పది వేల రూపాయలు కైవసం చేసు కున్నారు.ద్వితీయ బహుమతి 5000/- ఐదు వేల రూపాయలు కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన జట్టు కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి 5000/- ఐదు వేల రూపాయలను రాష్ట్ర యువజన నాయకుడు తెలంగాణ వెంకటేశ్వర్ రావు అందజేశాడు.ఈ సంధర్భంగా తెలంగాణ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో కబడ్డీ ఆటను ప్రోత్సహించి నట్లైతే స్టేట్,నేషనల్,ప్రో కబడ్డి లో కూడ సెలెక్ట్ అయ్యే ప్లేయర్స్ ఉన్నారని అన్నారు.వారికి సరైన కోచింగ్ ఇప్పించే విధంగా ఏర్పాట్లు చేసి మంచి ప్లేయర్ లుగా తీర్చి దిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ జడ్పీటీసీ చల్ల నారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,తెలంగాణ వెంకటేశ్వర్ రావు, జనగామ కర్నాకర్ రావు,మార్క రాము గౌడ్ లు ముఖ్య అతిధులుగా హాజరైనారు.వీరితో పాటుగా ఎస్ఎఫ్ఐ కాటారం సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు కిషోర్,జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరన్,జిల్లా కార్యదర్శి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎస్ఎఫ్ఐ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేసారు.






# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి నవంబర్,(1)** జిల్లాలోని కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల120మంది విద్యార్థిని,విద్యార్థులకు దాతలురాపాక సోమన్న,ధరావత్ వెంకన్నల ఆద్వర్యంలో స్పోర్ట్స్ యూనిఫామ్ లను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.ఈకార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి,పాఠశాల చైర్మెన్ కృపా రాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు మచ్చ మల్లేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు. పాల్గొన్నారు

# మాజీ మంత్రి ఎర్రబెల్లిని కలసి దిపావళి శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ గౌడ్

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు: బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



**పాలకుర్తి నవభూమి నవంబర్ (1)** మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావును శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి. శ్రీకాంత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలసి దీపావళి ప%శీ%డుగసందర్భంగా స్విట్లు అందజేసి ప్రత్యేక శుభాకంక్షలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా స్విప్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి

## జిల్లా కలెక్టర్, రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(1)** భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం, జిల్లాలోని జనగాం,ఘనపూర్ (స్టేషన్) పాల కుర్తి నియోజకవర్గాల్లో స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టర్ల్ పార్టిసి పేషన్) కార్యక్రమాలు కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఎన్నికలవ్యవస్థలోప్రజలుచురుకుగాపాల్గొన డం గురించి అవగాహన కల్పించడమేస్వీప్ కార్యక్రమంప్రధానఉద్దేశమన్నారు.శుక్రవారం జిల్లాలోని అన్నినియోజకవర్గాలలో ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించిన్నట్లు.ప్రత్యేకంగా, జనగామలోని ఏకశీల డిగ్రీ కళాశాలలో జరిగిన ఓటరు నమోదు శిబిరంలో ఎన్నికల సిబ్బంది పాల్గొని,1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలునిండిన విద్యార్థులకు ఫారం-6 దరఖాస్తులను పంపిణీచేశారమని కలెక్టర్ తెలిపారు.1జనవరి2025 అర్హత తేదీకి18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు ఫారం-6ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ లో నమోదు చేసుకోవాలని విద్యార్థులకు వివ రించామన్నారు.అలాగే, తమ ఓటరు వివ రాలలో ఏవైనా సవరణలు లేదా మార్పులు అవసరమైతే, ఫారం-8 దాఖలు చేయడం ద్వారా చేసుకోవచ్చని విద్యార్థులకు, పౌరు లకు అవగాహన కల్పించారని కలెక్టర్, జిల్లా ఎన్నికలఅధికారి రిజ్వాన్ బాషా షేక్ తెలయ జేశారు



# జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారిగా కే.మల్లి కార్జునరావు



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(1)** జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిగానూతన పదవి బాధ్యతలను కే మల్లికార్జునరావు శుక్రవారం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను జిల్లా.వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లిఖార్జున మర్యాద పూర్వకంగా కలిసి పూల.మొక్కను అంద జేస్తూ ప్రత్యేక శుభాకా%శీ%క్షలు తెలిపారు.

# జాగ్రత్తగా సమగ్ర సర్వే చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(1)** మున్సిపల్ పరిధిలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటే శ్వర్లుతో కలిసి కలెక్టర్ జనగామ మున్సిపల్ లోని21,22,25 వార్డుల్లో పర్యటించి సర్వే తీరును కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దే శించి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగాచేపట్టినసమగ్రఇంటింటికుటుంబ సర్వేకార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించా లన్నారు.ప్రొఫార్మానుక్షుణ్ణంగాచదివిఎలాంటి తప్పులులేకుండా వివరాలను పొందుపర చాలనిసూచించారు.ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని నమోదుచేయాలన్నారు.ప్రతి ఇంటినితప్పనిసరిగా సందర్శించి వివరాల ను సేకరించాలని తెలిపారు.మ్యాప్ ఆధారం గా సర్వేచేపట్టాలనిఅధికారులకు సూచించా రు. కలెక్టర్ వెంట మున్సిపల్ అధికారులు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మురికి చిరు కానుకను అందజేసిన తాటి.కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(1)** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని. పెద్దలుకాంగ్రెస్పార్టీజిల్లాఅధ్యక్షులు,జనగామ నియోజక వర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్రెడ్డిని మాల మహాసభరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్రవ్యవహారాల ఇం చార్జీ, తాటి.కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి దీపావళి పండుగపురస్క రించుకొని చిరు కానుకను అందజేస్తూశుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో పెద్దలు డాక్టర్ రాజమౌళి పాల్గొన్నారు.



## అనాధ శవానికి అంత్యక్రియలు

### మానవత్వం చాటుకున్న ట్రాన్స్ జెండర్ గౌరీ



**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ట్రాన్స్ జెండర్ గౌరీ కి పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఆర్ నగర్ ఇండ్ల పక్కన చిన్న పూరి గుడిసెలో నివసిస్తున్న పొనగంటి భాగ్య (55)కు ఉండడానికి ఇల్లు లేక, తినడానికి తిండి లేక, అలాగే ఆమెను చూసుకోవడానికి ఎవరూ కూడా లేకపోవడంతో గత కొంతకాలం నుండి అనారోగ్యం తో బాధపడుతూ ఆమె బుధవారం రాత్రి చనిపోవడం జరిగింది.అక్కడ అందు బాటులో ఉన్న యువత కొందరు ఆమె నిరుపేద పరిస్థితిని తెలియజేయడంతో వెంటనే స్పందించిన ట్రాన్స్ జెండర్ గౌరీ తన ఔదార్యాన్ని చాటారు.మరి కొంత మంది యూత్ సభ్యులతో వారి ఇంటికి వెళ్లి గురువారం రోజున ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పించి ఆ అనాధ శవానికి తన సొంత ఖర్చులతో ట్రాన్స్ జెండర్ గౌరీ అంత్య క్రియలు జరిపించారు.అలాగే ఈ కార్యక్రమానికి గౌరీ,అక్కడ ఉన్న తదితర సభ్యులు పాల్గొన్నారు. అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన గౌరీ ని పలువురు అభినందించారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరిఖని టు అరుణాచలం ప్రత్యేక బస్ సర్వీస్




**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును మంథని డిపో,గోదావరిఖని డిపోల పరిధిలో ఉన్న భక్తుల కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని మంథని డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశాడు.ఇట్టి బస్సు తేది 13-11-2024 రోజు సాయంకాలం గోదావరిఖని నుండి బయలు దేరి 16-11-2024 రోజున తిరిగి గోదావరిఖని కి చేరుతుందని తెలిపారు.ఈ బస్సు కు పెద్దలకు 4850 /-రూపాయలు మరియు పిల్లలకు 4000/-రూపాయల టికెట్ ధర ఉంటుంది.వివరాల కొరకు మొబైల్ నంబర్.9491324172 లో సంప్రదించగలరు.తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ మంథని డిపో విలేజ్ బస్ ఆఫీసర్ చంద్రమౌళి ని సంప్రదించగలరని తెలియజేసారు. ఇట్టి అవకాశాన్ని కాటారం సబ్ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

### కాటారంలో కనుల పండువగా

# దీపావళి సంబరాలు








**కాటారం,నవంబర్ 1 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం వ్యాప్తంగా గురు,శుక్ర వారాలు దీపావళి పండుగ ను ప్రజలు ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండల నలుమూలల వెలుగుల పండుగ సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా మెరుపులతో చిన్నా, పెద్దా తేడా లేకుండా సందడి చేసారు.గురువారం రోజున బోగీ మంటలతో ప్రారంభమైన దీపావళి పండుగ ఉత్సవాలు శుక్రవారం రాత్రి కేదారేశ్వర వ్రతం తో పూర్తి అయింది.రెండు రోజులు దీపావళి పండుగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం రోజున బోగీ మంటలు,కోలర కోల అనుకుంటూ కోలలు తిప్పుకుంటూ,పాటలు పాడుతూ ఆనందాన్ని ఆస్వాదించారు.బోగీ హారతులు,సాయంత్రం కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసి లక్ష్మీ పూజలు నిర్వహించారు.లక్ష్మీ పూజల అనంతరం మిటాయిల పంపిణీ తో ప్రజలు,బంధువులు, స్నేహితులు ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియ జేసుకున్నారు.తెలుగు లోగిళ్ళలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.కాంతులతో విరజిమ్మాయి.దీపావళి అనే పదానికి అర్థం వెళ్ళ విరిసేలా ఊరూ వాడా ప్రమిదల వెలుగులతో పండుగ శోభ సంతరించుకుంది.నూతన వస్త్రాల అలంకరణలతో చిన్నా పెద్దా సందడి చేసారు. బాణాసంచా వెలుగుల్లో పిల్లల సంతోషం చూసి పెద్దలు మురిసిపోయారు.వ్యాపారస్తులు దుకాణాలను అందంగా ముస్తాబు చేసి సాయంత్రం సమయంలో లక్ష్మీ పూజలు ఘనంగా నిర్వహించారు.ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాల్చారు.ఈ దీపావళి వేడుకల్లో ప్రజలు,రాజకీయ నాయకులు,అధికారులు,చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందంగా గడిపారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచేవే భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి,కుల, మత,వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి పండుగ.జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి.నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ,వెలుగులు తెచ్చే పండుగగా,విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు,ఆనంద కోలా హలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు,ఈ దివ్య దీపావళి సోయగాలు.ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది.దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్దశి.దీన్ని నరక చతుర్దశి న జరుపుకుంటారు.శుక్రవారం రోజున కుటుంబసభ్యుల మధ్య

















బంధు మిత్రులతో కలిసి కేదారేశ్వర వ్రతం ను గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు.కొన్ని చోట్ల పండితులు, పూజారులు కేదారేశ్వర వ్రతాన్ని భక్తులకు క్లుప్తంగా వివరించారు.